www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 28 జులై 2023
5
తిరుపతి





వెంకటగిరిలో..



అటవీ కార్మికుల పోరాటం చారిత్రాత్మకం

వెల్లువెత్తిన సంఘీభావం



తిరుపతిలో..



నాయుడుపేటలో..



పుత్తూరులో..

- తిరుపతి సభలో అఖిలపక్షం మద్దతు
- టిటిడి పట్టించుకోకపోతే ఉద్యమం ఉధృతం
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, యంత్రాంగం

తిరుపతిలో... అటవీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనం నుంచి వందలాది కార్మికులు శాంతియుతంగా, వర్షంలో తడుస్తూనే కిలోమీటర్ దూరం నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు సంఘీభావంగా పాల్గొన్నారు. అఖిలపక్షం నాయకులు అండగా నిలిచారు. టిటిడి డిఎఫ్ఒ కార్యాలయం ముందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కార్మికులు వెయ్యి రోజులు పస్తులతో దీక్షలు చేస్తుంటే, టిటిడి ఉన్నతాధికారులకు అన్నంఎలా సహిస్తుందని ప్రశ్నించారు. టిటిడిలో అమానవీయ పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. మొన్నటికి మొన్న అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు ఆందోళన చేశారని, నిన్న విద్యుత్ కార్మికులు ఆగస్టు 10 నుంచి విధులు బహిష్కరిస్తామని ప్రకటించారని, ఆగస్టు మొదటి వారంలో మున్సిపల్ కార్మికులు పోరాటాల పట్టనున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంటే, జగన్ సర్కార్ తామేమీ తక్కువ కాదని కార్మిక ద్రోహిగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు పెద్దఎత్తున హామీలిచ్చిన జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అన్నీ బుట్ట దాఖలు చేసిందన్నారు. కార్మికులంతా ఏకమై ముఖ్యమంత్రి ఇంటికి కరెంట్, నీటి సౌకర్యం లేకుండా చేస్తామని హెచ్చరించారు. అటవీ కార్మికులు ఇప్పటివరకూ ఎంతో సహనంగా ఉద్యమించారని, ఇకపై సిఐటియు అండతో మరింత ఉధృతం చేస్తారన్నారు. అటవీ కార్మికులను పర్మినెంట్‌ చేసే వరకూ పోరు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పర్మినెంట్‌చేస్తామని హామీ ఇచ్చి, నాలుగున్నరేళ్లయినా హామీని అమలు చేయలేదన్నారు. నిత్యం ప్రమాదాలతో సహజీవం చేసే అటవీ కార్మికుల్లో కాళయ్య విధి నిర్వహణలో సజీవ దహనమయ్యాడని, అనేకమంది అలర్జీలతో అనారోగ్యం పాలయ్యారని గుర్తు చేశారు. క్రూరమృగాలు వెంటాడుతున్నా తిరుమల పచ్చదనం కోసం పాటు పడుతూనే ఉన్నారన్నారు. టిడిపి నాయకులు పులివర్తి నాని, సుగుణమ్మ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వీలైనంత తొందరగా ఫారెస్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు హామీ ఇస్తున్నామని చెప్పారు. సిపిఐ నాయకులు రాధాక్రిష్ణ మాట్లాడుతూ అర్హత కలిగిన 200 మంది కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమన్నారు. వెయ్యి రోజుల పొడవునా పోరాటం చేయగలిగిన సత్తా వామపక్షాలకు మాత్రమే ఉందని అటవీ కార్మికులు నిరూపించారన్నారు. ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ వెయ్యి రోజుల కార్మికుల పోరాటం వ్యర్థం కాదన్నారు. సగం మందిని పర్మినెంట్‌చేసి, సగం మందిని కార్పొరేషన్‌లో కలపడం వివక్షకు నిదర్శనమన్నారు. జనసేన నాయకులు రాజారెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు తిరుమలలో అడుగు పెట్టినప్పటి నుంచి కొండకు అరిష్టం పట్టుకుందన్నారు. పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆగస్టులో తిరుపతిలో సభ నిర్వహిస్తామని వెల్లడించారు. పోస్టల్ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతుల నిరసనకు సాక్షాత్తు ప్రధానమంత్రే దిగి వచ్చారని, వారి పోరాటంతో బాటే ప్రారంభించిన అటవీ కార్మికుల నిరసనను టిటిడి విస్మరించడం శోచనీయమన్నారు. ఐఎన్‌టియుసి నాయకులు రత్నకుమార్, కాంగ్రెస్ నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, టిఎన్‌టియుసి నాయకురాలు సింధూజ సంఘీభావం ప్రకటించారు.

> 'వేలాది కోట్ల బడ్జెట్ ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో... కనీస వేతనం కోసం టిటిడి ఫారెస్టు కార్మికులు వెయ్యి రోజులుగా రిలే దీక్షలు చేస్తూనే ఉన్నారు.. కార్మికుల పోరాటం టిటిడి చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోయింది తప్ప ఐఎఎస్, ఐపిఎస్‌ల మనస్సు మాత్రం కరగలేదు.. ప్రతిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ, టిటిడి బోర్డులో కార్మికులకు అనుకూలంగా చేసిన తీర్మానం అన్నీ బుట్టదాఖలే అయ్యాయి.. బ్రిటీష్ వారికి తామేమీ తీసిపోమన్నట్లుగా టిటిడి ఉన్నతాధికారులు సైతం విభజించి పాలించారు.. జూనియర్లను అందలమెక్కించారు.. సీనియర్లను రోడ్డుపాలు చేశారు.. ఏమి వీరు చేసిన తప్పు అంటే ఎర్రజెండా నీడలో కనీస వేతనం కోసం, ఇచ్చిన హామీ అమలు కోసం న్యాయబద్ధంగా పోరాడటమే.. నాలుగున్నరేళ్ల కాలంలో కార్మిక వ్యతిరేకంగా ముద్ర వేసుకున్న జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఒక్కటయ్యారు. టిటిడి ఫారెస్టు కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా, తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లోనూ మద్దతుగా ధర్నాలు నిర్వహించారు. 'మేమున్నామని.. మీకేం కాదని' నినదించారు.

కోర్టుల్లో న్యాయం జరిగేలా చూస్తాం : న్యాయవాదులు

వీరి పోరాటానికి సీనియర్ న్యాయవాదులు, ఐలు సంఘం నాయకులు చల్లా వెంకటయ్య, హేమచంద్రారెడ్డి, క్రాంతి చైతన్య, దేవరాజులు, ప్రసన్న, మురహరి, మురళి తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్మికుల పక్షాన తమ వాదన వినిపించి, కోర్టుల్లో సైతం న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

టిటిడి డిఎఫ్‌ఒకు వినతి..

సిఐటియు నాయకులు అఖిలపక్షం నేతలతో కలిసి టిటిడి డిఎఫ్‌ఒను కలిసి కార్మికుల సమస్యను మరోసారి విన్నవించారు. స్పందించిన టిటిడి డిఎఫ్‌ఒ మరోసారి ఈవో దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

బిఎన్ కండ్రిగలో... తహశీల్దార్ భార్గవికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రమణయ్య, కల్యాణ్,యశోద పాల్గొన్నారు.

కెవిబిపురంలో.. సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ నాయకురాలు రాజేశ్వరి, రైతుసంఘం మండల కార్యదర్శి శంకరయ్య, విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు బాలక్రిష్ణయ్య, పూర్ణమ్మ, శివశంకరి, భారతి, దేవి, రమణమ్మ పాల్గొన్నారు.



నాయుడుపేటలో... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అర్జీ సమర్పించారు. సిఐటియు నాయకులు ఎస్.ముకుంద, ముఠా వర్కర్స్ నాయకులు కృష్ణయ్య, మురళి, మహేష్, నాగరాజు, రఫీ, రియాజ్, చిన్నయ్య పాల్గొన్నారు.

గూడూరులో... ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సురేష్, జోగి శివకుమార్, బి.గోపి, ఎ.ప్రసాద్, శేఖరాచారి, బి.ప్రసాద్, బి.అంకయ్య, టి.వెంకటరామిరెడ్డి, బి.ప్రభావతి, ఆర్.సుబ్బమ్మ, ఎస్.గిరి, బి.చంద్రయ్య పాల్గొన్నారు.



పుత్తూరు టౌన్... సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, కెఆర్ సుబ్రమణ్యం, పిళ్లై సుధాకర్, రమేష్, కృష్ణమూర్తి, కుమార్, గోవిందస్వామి, ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

నాగలాపురంలో... ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సంఘీభాంగా నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, సిఐటియు మండల కార్యదర్శి మురగేష్ మాట్లాడుతూ టిటిడి ఫారెస్టు కార్మికలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. తహశీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మురగేష్, దినమణి, బాలాజీ, సుబ్బమ్మ, పద్మ, దక్షిణామూర్తి, గౌసియా, సుమతి, సబీనా పాల్గొన్నారు. పిచ్చాటూరులోనూ దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ సుదర్శనంకు వినతిపత్రం అందించారు.



పాకాలలో.. సిఐటియు నాయకులు మధుసూదన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

శ్రీకాళహస్తిలో... సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద టిటిడి అటవీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అయిన వారికి ఆకుల్లో, కానివారికి కంచాల్లో అన్న చందాన టిటిడి యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.


వరదయ్యపాళెం... కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరుణాచలం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్మికులతో కలిసి గురువారం సంఘీభావం ప్రకటించారు. గౌస్‌బాష, శాంతి, దివ్య, గౌరి, రుక్మిణి, లక్ష్మీదేవి, శారద, ప్రమీల పాల్గొన్నారు.

రేణిగుంటలో.. చెక్‌పోస్టు సర్కిల్ వద్ద ఆటో కార్మికులతో నిరసన తెలిపారు. కరకంబాడి పంచాయతీలోని తారకరామనగర్ సుందరయ్యకాలనీ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టి.నరసింహారెడ్డి, సత్యశ్రీ, రాజశేఖర్, సుజాత, శివానందం, ఒ.వెంకటరమణ, జీవన్ ఆటోస్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేటలో...అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘీభావం ప్రకటించారు. సిఐటియు నాయకులు బి.పద్మనాభయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సంపాదన ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో చిరు వేతన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. రమణయ్య, లక్ష్మయ్య, రాజబాబు, రమణయ్య, రఘున్న, విజయ పాల్గొన్నారు.





సత్యవేడులో..

విదేశీ విద్యాదీవెనకు రూ.2 కోట్లు జమ



తిరుపతి టౌన్ : రాష్ట్రంలో పేద విద్యార్థులు ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించే విదేశీ విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చెందిన 15 మంది విద్యార్థులకు 2 కోట్ల 31 లక్షల నాలుగువేల ఒక్క రూపాయలను సిఎం జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. రాష్ట్రంలో 357 మంది విద్యార్థులకు సాయంగా 45.53 కోట్లను తాడేపల్లిక్యాంపు కార్యాలయం నుంచి జమ చేశారు. తిరుపతిలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి లబ్దిదారులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మెగా చెక్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఇన్‌ఛార్జి అధికారి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన నిరసిస్తూ మహిళా వర్సిటీలో ర్యాలీ



క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం విభాగం, ఉమెన్ సేఫ్టీ సెంటర్ ఇతర శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో మణిపూర్ మహిళలపై జరిగిన దారుణ ఘటన పై నిరసనగా విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు ,విద్యార్థులు గురువారం పరిపాలన భవనం ముందు నుంచి ర్యాలీ ప్రారంభించారు. వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య డి. భారతి , రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, ఆచార్య కె. అనురాధ హ్యూమానిటీస్ డీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ భారతి మాట్లాడుతూ మణిపూర్లో మహిళలపై జరిగిన ఈ అమానుష చర్య హేయ మైనదని, వర్సిటీ దీనిని తీవ్రంగా ఖండిస్తోందని, సాంకేతికత ,నాగరికత పెరుగుతున్నప్పటికీ మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, హింసలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయని తెలిపారు .ఇలాంటి అరాచకాల్ని ప్రతిఘటించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రజిని మాట్లాడుతూ మణిపూర్ లో మహిళల పట్ల అమానవీయంగా ప్రవర్తించారని భావోద్వేగం వ్యక్తపరిచారు. సోషల్ సైన్స్ డీన్.ఆచార్య కె.అనురాధ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధ్యులని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా మహిళలకి తగిన భద్రతా చర్యల్ని చేపట్టి శాంతిభద్రతలు నెలకొల్పాలని పిలుపునిచ్చారు. పరిపాలనా భవనం నుండి మొదలైన ఈ ర్యాలీ విద్యార్థుల నినాదాల తో జ్యోతి రావు పూలే విగ్రహం వరకూ కొనసాగింది. అనంతరం పరిపాలనా భవనం ముందు కొవ్వొత్తులతో నిరసన వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో, సైన్స్ డీన్, ఆచార్య సుజాత, సావిత్రి, , ఆచార్యులు, మమత, అరుణ, సారాసరోజిని, సీతాకుమారి, మహిళా అధ్యయన విభాగాధిపతి డా. నీరజ, మహిళా అధ్యయన కేంద్ర, విభాగ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

రేపు కవి సమ్మేళనం

తిరుపతి సిటి : మణిపూర్ బాధిత ప్రజలకు సంఘీభావంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అభ్యుదయవాదులు హాజరుకావాలని యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న ఓ ప్రకటనలో తెలిపారు.



మొలకలు రాకుండా వరికి ఉప్పు ద్రావణం స్ప్రే చేయండి

తిరుపతి సిటి : గత మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాల కారణంగా వరి పైరు వాలిపోయి గింజలు మొలకెత్తే పరిస్థితిని గుర్తించామని, మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని వరి పంటపై స్ప్రే చేయాలని ఎడిఎ మెరుగు భాస్కరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమస్య తూర్పు మండలాల్లో అధికంగా సాగుచేసిన కె.యన్.యం-1638 (కునాలు) రకంలో అధికంగా ఉందని తెలిపారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా గట్లు కొట్టి నీటిని తీసేయాలన్నారు. వెన్నులు బాగా తడిచే విధంగా రెండు మూడు శాతం ఉప్పు ద్రావణాన్ని స్ప్రే చేయాలని సూచించారు.

ఆగిన శ్రీనివాససేతు పనులు

మృతులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో

రూ.50 లక్షల చొప్పన ఇవ్వాలన్న సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి ఫ్లై ఓవర్ శ్రీనివాస సేతు పనుల్లో అపశృతి చోటు చేసుకున్న ఘటనలో ఇద్దరు వలస కార్మికులు మృతిచెందిన విషయం విదితమే. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైల్వేఓవర్ బ్రిడ్జిపై జరుగుతున్న పనుల్లో బుధవారం అర్ధరాత్రి ప్రీకాస్ట్ సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై ఏర్పాటు చేసే క్రమంలో బీహార్, పశ్చిమబెంగాల్ వాసులు ఇద్దరు మృతిచెందారు. శరీరాలు మొత్తం నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రస్తుతం శ్రీనివాస సేతు పనులు చివరి దశ జరుగుతున్నాయి. నెలాఖరుకల్లా పూర్తవ్వాలన్న ఒత్తిడి వీరిపై ఉంది. 70 టన్నుల ఓ సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై ఏర్పాటు చేసే పనులు జరిగాయి. భారీ క్రేన్‌తో సెగ్మెంట్‌ను బ్రిడ్జిపై నిలబెట్టే క్రమంలో క్రేన్ కొక్కానికి ఉన్న తీగలు తెగిపోయాయి. దీంతో ఒక్కసారిగా తీగలు తెగిపోయి జారిపోయి నేలపై కప్లింగ్ పనులు చేస్తున్న ఇద్దరు కూలీలపై పడిపోవడంతో వారు మరణించారు. బీహార్‌రాష్ట్ర ఖతియార్ జిల్లాకు చెందిన బాద్దో మండల్(43) పశ్చిమబెంగాల్‌కు చెందిన అవిజిత్ ఘూష్ (22) ఈప్రమాదంలో మరణించారు. ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత అర్ధరాత్రి ఆప్రాంతాన్ని పరిశీలించి మృతదేవాలను తీసేందుకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టారు. నుజ్జునుజ్జుగా మారిన మృతదేహాలను పోస్టుమార్టం కోసం తిరుపతి రుయాకు తరలించారు. పోస్టుమార్టం ఏర్పాట్లును చేసి వారి దేహాలను బంధువులకు అప్పగించేందుకు కమిషనర్ చర్యలు తీసుకున్నారు.



నుజ్జునుజ్జు అయిన మృతదేహాలు

ఈ ఘటనపై రైల్వే అధికారులు దిగ్భ్రాంతి చెందారు. ఎందుకంటే ఈసెగ్మెంట్ రైల్వే ట్రాక్‌పైన కాని, రైలు వెళుతున్న సమయంలో పడి ఉంటే అంతే సంగతి. దీనిపై విచారణ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా గురువారం శ్రీనివాససేతు పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎందుకంటే మృతదేవాలను తీయడానికి సిబ్బందికి చాల కష్టంగా మారింది. మరణించిన ఇద్దరు కార్మికులకు మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్ హరిత బాదిత కుటుంబాలకు సహాయం చేయడానికి ప్రభుత్వనికి సిఫార్సు చేశారు. ఒక్కొక్కరికి రూ 5లక్షలు ఇవ్వాలని కమిషనర్ ప్రతిపాదన పంపారు. మిగిలినది ఆఫ్కాన్ కంపెనీ సహాయం చేయనుంది.

రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో మృతులకు 50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం డిమాండ్‌చేశారు. ఘటనకు కారకులైన కాంట్రాక్టర్‌పైనా, అధికారులపైనా కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

ఘటన దురదృష్టకరం :నవీన్

గరుడ వారధి సంఘటన దురదృష్టకరమని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. టిటిడి అధికారులు నిధులు కేటాయించి చేతులు దులుపుకోకుండా ఫ్లైఓవర్ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాడా? పనులు జరిగే సమయంలో భద్రతా చర్యలు చేపడుతున్నారా? పర్యవేక్షించాలన్నారు. షిఫ్ట్ పద్ధతిలో కార్మికులతో పనిచేయిస్తున్నారో లేదో పరిశీలించాలన్నారు. నెలాఖరుకల్లా పూర్తవ్వాలన్న కారణంగా కార్మికులపై ఒత్తిడి పెరిగిందని విమర్శించారు.

విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి : జెఎసి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్నం విద్యుత్ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారాన్ని కోసం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి. దేవేంద్ర రెడ్డి, కార్యదర్శి పి. రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, జేఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న డిఏలను బకాయిలతో చెల్లించాలని, పిఆర్ సిని వెంటనే అమలు చేయాలని అపరిమితమైన వైద్య సౌకర్యాన్ని కల్పించాలని, కొత్త పోస్టులను మంజూరు చేయాలని, ఒకే మాస్టర్ స్కేలును వర్తింపజేయాలని, 1999-2004 మధ్య నియామకమైన ఉద్యోగులకు జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోగా తీవ్ర ఆలస్యం అవుతున్నందున, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈనెల 27న పన్నెండు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి, ఎపిట్రాన్స్కో యాజమాన్యానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమ్మె నోటీసు మేరకు గురువారం తిరుపతి ఏపీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముఖద్వారం ఎదుట భోజన విరామ సమయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు.

యాజమాన్యం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించనట్లయితే దశల వారీ ఆందోళన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధతం చేస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 9 వరకు తమ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని, అప్పటికీ యాజమాన్యం స్పందించకపోతే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తిరుపతి సర్కిల్ చైర్మన్ గోపి, కన్వీనర్ మురళి, జేఏసీ నాయకులు జయప్రకాష్, చలపతి, జయరామయ్య, నాగరాజు, రంగారావు, విద్యుత్ సంస్థల ఉద్యోగులు, సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



మధ్యాహ్నం భోజనం వేళలో నిరసన

ఆదికృతిక బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజాశక్తి-పాకాల: మండలంలోని ఉత్తవారిపల్లి ఆనందగిరి క్షేత్రంలో ఆగస్టు 6 నుంచి 10 వరకు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆదికృతిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేతులు మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త మండలి ఛైర్మన్ మహా సముద్రం పట్టాభిరెడ్డి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకుని ఆనందగిరి క్షేత్రం నుంచి తీసుకువెళ్లిన తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



ప్రజాశక్తి-నాయుడుపేట: ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం అన్నమేడు సచివాలయ పరిధిలోని మర్లపల్లి, అన్నమేడు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎంపీడీవో శివప్రసాద్, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సర్పంచ్ దువ్వల మంజులమ్మ, ఎస్‌సీఎస్‌టీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఆలందెన వెంకట కష్టారెడ్డి, పాపారెడ్డి చంద్రారెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దారెడ్డికి ఘన నివాళులు



ప్రజాశక్తి-నాయుడుపేట: మాజీ ఏఎంసీ ఛైర్మన్, నాయుడుపేట టీడీపీ సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి తండ్రి సిద్దారెడ్డి కర్మక్రియలకు నెల్లూరు, తిరుపతి జిల్లా ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి పరసా రత్నం, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రహ్మణ్యం, పాశం సునీల్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త కొండేపి గంగా ప్రసాద్, ట్రినిటీ హాస్పిటల్ ఛైర్మన్ ఆదవరం నాగూరయ్య, డాక్టర్ ఆదవరం సందీప్, సీనియర్ కాంగ్రెస్ నేత సీవీ శేషారెడ్డి, ఉగ్గుమూడి భాస్కర్‌రెడ్డి, కంద్రిగ మురళి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.


సమస్యలు పరిష్కరించాలని నిరసన



ప్రజాశక్తి-గూడూరు రూరల్: విద్యుత్ శాఖలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గూడూరు పరిధిలోని నెల్లటూరులో ఉన్న గూడూరు డివిజనల్ విద్యుత్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. జేఏసీ ఛైర్మన్ శివశంకర్, రమేష్, కన్వీనర్ శ్రీనివాసులు, గురు ప్రసాద్, మునిశేఖర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టం పరిశీలన

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని భవాని శంకరాపురం పంచాయతీలో గురువారం ఉదయం ఏవో భారతి పంటలను పరిశీలించారు. నష్టపోయిన వరి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతినడంతో ఏవో పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మహిళలను హింసించిన వారికి ఉరిశిక్ష వేయాలి



ప్రజాశక్తి-కేవీబీపురం: ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణహోమంలో మహిళలను నగ్నంగా ఊరేగించి హింసించిన వారిని వెంటనే శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) మండల కార్యదర్శి వరలక్ష్మి డిమాండు చేశారు. మణిపూర్ బాధితులకు సంఘీభావంగా కేవీబీపురం మండలం రాగిగుంటలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక దాటవేస్తుండటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూర్ రాష్ట్రంలోని ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పరిపాలన పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, మహిళా సంఘం నాయకులు సుజాత, మోహన తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని తలారివెట్టు రెవెన్యూ అధికారులు చేపట్టిన భూముల రీసర్వేకు సహకరించాలని వీఆర్వో రమణారెడ్డి తెలిపారు. ఆయన గురువారం తలారివెట్టు గ్రామంలో రైతులతోపాటు వెళ్లి భూముల రీసర్వే చేపట్టారు. గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, తిరుపాల్, రైతులు పాల్గొన్నారు.



త్యాగానికి ప్రతీక మొహర్రం..!

● నియోజకవర్గంలో ముస్తాబైన పీర్ల చావిళ్లు ● నేడు గూడూరులోని పెద్ద మసీదు వద్ద నిప్పులపై నడక



ప్రజాశక్తి-గూడూరు టౌన్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం సంతాప దినాలు హిజ్రి క్యాలెండర్ ప్రకారం ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. ఇస్లాం ధర్మాన్ని రక్షించేందుకు మొహమ్మద్ ప్రవక్త మనుమలు ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హుస్సేన్ తదితర వీరుల సంస్మరణార్థం మొహర్రం పండుగ నిర్వహిస్తారు. 14 శతాబ్దాల క్రితం ఇరాక్‌లోని కార్బాల ప్రాంతంలో శాంతి స్థాపన కోసం చేసిన యుద్ధంలో వారు తమ ప్రాణాలు త్యాగం చేశారు. దీంతో అప్పటి నుంచి ముస్లింలు మొహర్రం మాసాన్ని సంతాప దినాలుగా పాటిస్తారు. ప్రాణత్యాగం చేసిన వారి పేరిట ముస్లింలోని సున్నీజమాతులు దానధర్మాలు చేయడం, ఉపవాసాలు పాటించడం వంటి ధార్మిక కార్యక్రమాలు చేపడుతారు. మొహర్రం అనే పేరు హర్రం అనే పదం నుంచి వచ్చిందని, హర్రం అనగా ఉర్దూలో త్యాగం, క్షమాపణ అని అర్థం. నాడు పవిత్ర యుద్ధంలో అమరులైన వారికి ముస్లింలోని షియా తెగకు చెందిన వారైతే గుండెలపై బాదుకుంటూ రక్తం చిందిస్తూ మాతం యాత్రను నిర్వహిస్తూ ఎంతో ఆవేదనగా తమ సంతాపాన్ని తెలుపుతారు. ఈ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినప్పటికీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనే అత్యంత వైభవంగా ప్రతి గ్రామాల్లో సర్వ మతాలకు చెందిన వారు ఇక్కడ పీర్ల చావిడిలో జరిగే పెదషరిగత్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావడం, తమ మొక్కుల్ని తీర్చుకోవడం విశేషం. మతసామరస్యానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుంది. మొహర్రం నెలతోనే ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభం కావడం విశేషం.

మొహర్రం పండుగా ఇలా...

ఈ మాసపు నెలవంక చూశాక ప్రత్యేక ప్రదేశాల్లో భద్రపరిచిన పీర్లను శుభ్రం చేసి పంజాలను (అమరుల ముద్రికలు) లను ఆషుర్ ఖానా (చావిళ్ల)లో ప్రతిష్ఠించారు. వీటిని తెలుగులో పీర్లు అంటారు. అదే రోజున పీర్ల చావిడిల వద్ద ఆలా(అగ్నిగుండం) కోసం గుంతను తవ్వుతారు. టన్నుల కొద్దీ కలపను తెచ్చి గుండాన్ని రాజేస్తారు. కార్యక్రమ నిర్వాహకులు (ముజావర్లు) ఆరాధన ప్రక్రియను నిర్వహిస్తారు. మొదటి ఐదు రోజులు పీర్లను చావిళ్లలోనే ఉంచి దువా (ప్రార్థన)లు చేస్తారు. 7వ రోజున చిన్న షెరగత్ (గ్రామోత్సవం), పదో రోజున పెద్ద ఎత్తున భక్తులు పాలతో తయారు చేసిన పానకం (రంగ్ షర్బత్)ను మట్టి పాత్రల్లో తెచ్చి అగ్నిగుండం చుట్టూ తిరిగి పీర్ల చావిడిలో సమర్పిస్తారు. ఇదే రోజున వైభవంగా చిరాఖీ (దీపారాధన) చేస్తారు. ఈరోజు గూడూరు పట్టణంలోనే కాకుండా సమీప గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అంతేకాకుండా భారీ విద్యుద్దీపాలతో వేలాది జనంతో పట్టణాలు, గ్రామాలు కళకళలాడుతాయి. అర్ధరాత్రి నిప్పుల గుండం చుట్టూ తిరగాడుతూ హుస్సేన్ ... హుస్సేన్... దూలా అంటూ లయబద్ధంగా యుద్ధ విన్యాసాలు చేస్తారు. అర్ధరాత్రి 1:30 గంటలకు పూల పాన్పులా మాదిరి పరిచిన నిప్పులపై ఉపవాసాలతో పంజాలను పట్టుకుని తిరుగాడుతారు. ఆ నిప్పుల్లో తమ పాపాలు భస్మమై, భక్తితో కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మరుసటి రోజు (29వ తేదీన) పంజాలకు షహదత్(నిమజ్జనం) కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం నిప్పుల గుండాన్ని పూడ్చి దానిమ్మ, పండ్ల మొక్కలను నాటడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం.

ఐక్యతకు ప్రతీక పండుగ..

మొహర్రం పండుగను హిందూ, ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకుంటారు. ముస్లింలతో పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో హిందువులు పండుగను చేయడం విశేషం. హిందువులు తమ గ్రామంలోని చావిడికి వెళ్లి పీర్లను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మొక్కులు చేసుకున్న పీర్లను తమ ఇళ్లకు తీసుకెళ్లి ప్రత్యేకంగా అలంకరించి పీర్ల చావిడి వద్దకు ఊరేగింపుగా తీసుకొస్తారు. తొమ్మిది రోజులపాటు పీర్ల వద్ద జరిగే ప్రార్థనల రోజులు ఐక్యంగా పాల్గొంటారు.

తిరుపతి బస్ టెర్మినల్ ఏర్పాటు చేయండి : ఎంపి


తిరుపతిటౌన్ : తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆ శాఖా మంత్రి నితిన్ గడ్కరి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రిత్వ శాఖ సెక్రటరీతో చర్చించిన విషయాల గూర్చి ఆయనకి వివరించారు. తిరుపతి బస్ టెర్మినల్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఇంటర్–మోడల్ స్టేషన్ అభివృద్ధి కోసం నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.



విద్యార్థినులకు 'లింగ సున్నితత్వం'పై అవగాహన


ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అధ్యక్షతన విద్యార్థినులకు జెండర్ సెన్సిటైజేషన్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి మాట్లాడుతూ జెండర్ సెన్సిటైజేషన్ అనేది ఇతరులతో వ్యవహరించడంతో జీవితంలో జెండర్ పాత్ర ఎలా పోషిస్తుందో తెలియజేసే ప్రక్రియని, భారతీయ ఆలోచన ప్రక్రియలో లింగం పెద్ద పాత్ర పోషిస్తుందని, వయసుతో సంబంధం లేకుండా అందరిని సమాన గౌరవంతో చూడడంపై ఆధారపడి ఉంటుందన్నారు. డాక్టర్ రాణి, డాక్టర్ ప్రీతి, ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జి డా. స్నేహలత స్టూడెంట్ కౌన్సిల్ మెంబర్ డా. జయమ్మ పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రభుత్వ అండ



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్రంలోని ప్రత్యేక ప్రతిభావంతులకు జగన్ ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలబడుతుందని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ, విర్కో ఫౌండేషన్, గురుదేవా ట్రస్ట్ సంయుక్తంగా గురువారం ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు, కృత్రిమ, కాళ్లు, చేతులు, చెవిటి మిషన్లు, హ్యాండ్ స్టిక్‌లను పంపిణీ చేశారు. టీటీడీ ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ప్రత్యేక ప్రతిభావంతుల చేయూత కోసం పంపిణీ చేసిన విర్కో ఫౌండేషన్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి, విర్కో ఫౌండేషన్ సీఈవో ప్రవీణ, శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ జగదీష్, బియ్యపు పవిత్రారెడ్డి, లోకేష్ యాదవ్, రత్నం రెడ్డి, చిట్టివేలు జయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో రోబోటిక్స్ టెక్నాలజీపై కార్యశాల



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో కళాశాల ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ, ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్, కళాశాల రోబోటిక్స్ క్లబ్ సంయుక్తంగా ఆటో బోట్స్–రోబోటిక్స్ పై మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండు రోజుల కార్యశాలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యశాలకు రీసోర్స్ పర్సన్ గా నెల్లూరుకు చెందిన టెక్నో ట్రాన్ సంస్థ రీసెర్చ్ ఇంజనీర్, డైరెక్టర్ వికాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు రానున్న రోజుల్లో భవిష్యత్తు అవకాశాలుగా రోబోటిక్స్, అటానమస్ రోబోట్స్ లో మెండుగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వేగంగా వద్ధి చెందుతున్న రోబోటిక్స్, మెషిన్ లర్నింగ్, కృత్రిమ మేధా వంటి అధునాతన టెక్నాలజీలతో భవిష్యత్తు ఉపాధి అవకాశాలు మాయమవుతుందన్నారు. కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, ఈసీఈ విభాగాధిపతి శ్రీనివాసుల రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎల్‌ఎలను నియమించండి



తిరుపతి టౌన్ : నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ప్రతిరోజూ బిఎల్‌ఓలు కలిసి సమగ్ర ఓటరు సర్వే చేపట్టాలని జేసీ డికె బాలాజీ ఆదేశించారు. రాజకీయ పార్టీలు తమ పరిధిలో బిఎల్‌ఎలను నియమించాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇఆర్‌ఒ, ఎఇఆర్‌ఒలతో ప్రత్యేక ఓటర్ల సవరణపై సమావేశమయ్యారు. ఫ్రీ అండ్ ఫేర్ ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. బిఎల్‌ఎలు సహకరించి సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఆర్‌డిఒ కనక నరసారెడ్డి, డిఆర్‌ఒ కోదండరామిరెడ్డి, రాజకీయ పార్టీల తరపున బిజెపి వరప్రసాద్, టిడిపి మనోహరాచారి, సిపిఎం నాగరాజు పాల్గొన్నారు.

తిరుపతికి డబుల్‌డెక్కర్ బస్సులు

తిరుపతి టౌన్ : తిరుపతి అభివృద్ధిని దేశమంతా చూస్తోందని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. త్వరలోనే తిరుపతికి డబుల్ డెక్కర్ బస్సులు నడుపుతామని డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 12, 13, 6, 45వ డివిజన్లలో గురువారం జరిగింది. తిరుపతికి త్వరలోనే డబుల్‌డెక్కర్ బస్సులు వస్తున్నాయన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఓఆర్ఐ నిర్వహణ భేష్



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన సంస్థను ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డితో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాధికారి డా.భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఓఆర్ఐ సంచాలకులు డా. పిసి వెంకటేశ్వర్లు వారికి సంస్థ ప్రాధాన్యతను వివరించారు. వీసీ ఆచార్య కె.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రాచ్య పరిశోధన సంస్థ ఎస్వీయూలో విశిష్టమైందని,1956 నుండి ఇక్కడి తాళపత్రాలను పసిబిడ్డల్లా సంరక్షిస్తూ, పరిశోధనలు చేస్తున్నారని, శాసన మండలి కమిటీ, న్యాక్ కమిటీ సంస్థను చూసి సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా మెచ్చుకున్నారన్నారు. తి.తి.దే. విద్యాధికారి ఓఆర్ఐ నిర్వహణ చూసి ఆశ్చర్యపోయారు. కార్యక్రమంలో ఓఆర్ఐ సిబ్బంది డా.వెంకటేశ్, డా.రాజశేఖర్, డా.విజయకుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ సిద్ధయ్య, బాషా, నాగరాజు, రమేష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, పరిశోధకులు యోగీశ్వరరావు, సంతోష్ పాల్గొన్నారు.

ఉచిత శస్త్రచికిత్సలకు 91 మంది ఎంపిక

తిరుపతి సిటీ: ప్రాణదాన పథకం కింద స్విమ్స్‌లో నిర్వహించే ఉచిత శస్త్రచికిత్సలకు 91 మంది పేద రోగులు ఎంపికయ్యారని టిటిడి జేఈవో, స్విమ్స్ డైరెక్టర్ సదా బార్గవి తెలిపారు. స్థానిక కమిటీ హాల్‌లో ప్రాణదాన కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేషంట్ల ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద రోగులను ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాన కమిటీ సభ్యులు డాక్టరు రామ్, డాక్టరు కోటిరెడ్డి, ఎస్.రవిప్రసాద్, డాక్టరు మురళీధర్ రావు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఆయన 8వ వర్ధంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుడు ఎస్.కె. ఉస్మాన్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి, విశ్రాంత షార్ ఉద్యోగి శ్యాంసుందర్ చేతులు మీదుగా అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అందించారు. కార్యక్రమంలో గురుస్వామి రెడ్డి, చెంగాలమ్మ ఆలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు ఎం.ఎం.పద్మజ, పాఠశాల విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు. భవిత స్కూల్ చిన్నారులు కలామ్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళి సమర్పించారు.

In The Court of the Xth Additional Districtu Judge at Tirupati
I.A.No.217/2021, O.S.No.228/2017

N.Ponnuswamy ...Petitioner/Plaintiff
V/s
N.Ramanadam and Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.23

R23) N.Saraswathi W/o N.Balu Modaliar Bugga Street, Renigunata Village, Post and Mandal, Tirupati Dist.

Please take notice that the above Petition in I.A.No.217/2021 in the above suit is posted to dt. **07.08.2023** for your appearances before the above said Honourable Court at 10.30 am either in person or through an Advocate and raise your objections if any failing which the matter will be decided in your absence as exparte.

Hearing date: 07.08.2023

B.RAJENDRUDU
Advocate, Tirupati

In The Court of the Xth Additional Districtu Judge at Tirupati
I.A.No.88/2021, O.S.No.228/2017

N.Ponnuswamy ...Petitioner/Plaintiff
V/s
N.Ramanadam and Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.23

R23) N.Saraswathi W/o N.Balu Modaliar Bugga Street, Renigunata Village, Post and Mandal, Tirupati Dist.

Please take notice that the above Petition in I.A.No.88/2021 in the above suit is posted to dt. **07.08.2023** for your appearances before the above said Honourable Court at 10.30 am either in person or through an Advocate and raise your objections if any failing which the matter will be decided in your absence as exparte.

Hearing date: 07.08.2023

B.RAJENDRUDU
Advocate, Tirupati

గూడూరు Prl. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 73 / 2022

Mamidi Sreenivasulu @ Seenaiah .... వాది
Vs
Vailamgari Selvamani, S/o Salvaraj, R/o Gummala Dibba, Thamminapatnam Village, Chillakur Mandal, Tirupati Dist. ....ప్రతివాది

పై నెంబరులోని వాది తన బాకీ రాబట్టుకొనుటకు గాను ప్రతివాదియైన మీపై దావా దాఖలు చేసి మీ నోటీసుకు గాను తేది. 21-08-2023న వాయిదా వేసి యున్నారు. కావున పై దావాకు సంబంధించి ప్రతివాదియైన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల మీరు గాని లేదా వకీలు ద్వారా గాని పై తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు నందు హాజరై తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు,
ఈదూరు భాస్కరయ్య,
యరగుడిపాటి అరవింద్,
వాది తరపు న్యాయవాదులు, గూడూరు.
సెల్: 9849308789

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
I.A.NO.429/2023
O.S.NO.87/2014

BETWEEN:
B. Kuppaiah Boyudu @ Kuppanna Boyudu and others ......Petitioners/Plaintiffs
AND:-
N. Venkata Boyudu (Died) and others ......Respondents / Defendants

NOTICE TO THE RESPONDENTS NO.12

To
R12- N. Jayalakshmi,
W/o Ravi, residing at No.8,
1st Cross, Muniveerappa block,
Palace Gutali Bangalore - 560003.
Now residing at Kamarajnagar,
Gate Puttur,
Puttur Town & Mandal,
Tirupati District, A.P.,

Please take notice that the above case is posted for your appearance on 01-08-2023 before the Senior Civil Judge Court, Puttur at 10.30 A.M. Failure to appear on the said date by you, the matter will be decided on exparte.

By order of court.
SRI. M. MOHAN RAJU, M.A., LLB.,
ADVOCATE FOR PETITIONERS/ PLAINTIFFS, TIRUPATI.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 301 OF 2021

Andhra Pragathi Grameena Bank, Gudur Main Branch, (Rep. by its Branch Manager) .... వాది
Vs
I. Chinthala Subramanyam & another ....ప్రతివాదులు

To,
Chinthala Subramanyam, **(D.1)**
S/o Venkataiah, R/o P.S.R. Park Street, Gudur Town & Mandal, Tirupati Dist.

దావానోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తేది. 22-08-2023 కి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లేడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి,
వాది తరపు న్యాయవాది.

In the Court of the Senior Civil Judge : Gudur
E.P.No. 19 / 2019
O.S.No. 199 / 2015

Sarangam Ramanaiah - D.H.R
Vs
Chintha Sreeramulu - J.D.R

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే3-8-2023దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Naidupeta Mandalam and Naidupeta Sub Registrar Office, Kallipedu Grama Panhayath, Ayappareddy palem Village, an extent of Ac.0-20 cents in Survey No.49-14 is **bounded by : - East :** Land of one Vinod, **South:** Land of one Revuru Nagabusha namma, **West:** Land of one Revuru Nagabushanamma, **North:** Public Road.

DHR Value **Rs.50,00,000/-** for acres
Ameena Value **Rs.55,00,000/-** for acres

A.V. రాఘవరెడ్డి,
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది,
గూడూరు.

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 169/2020
I.A. No. 155/2019, A.S. No. / 2019

చిట్టేటి రామక్రిష్ణయ్య & వగైరాలు ....పిటీషనర్లు/అపిలెంట్లు
ఎదిరి
పచ్చ శివరామనాయుడు & వగైరాలు ......రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

నోటీసు

టు, 1వ రెస్పాండెంటు, శ్రీ పచ్చ శివరామ నాయుడు, తండ్రి సుబ్బరామనాయుడు, మద్దాలి గ్రామం, కోట మండలం, తిరుపతి జిల్లా.
7వ రెస్పాండెంటు, ఎమ్. శ్రీదేవి భర్త, ఎమ్. వెంకటేశ్వర్లు, తండ్రి లేట్ చిట్టేటి వెనయ్య, కె.వి.పురం గ్రామం, నగిరి మండలం, చిత్తూరు జిల్లా.
ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసునందు గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టువారు మీకు నోటీసును తేది. 03-08-2023న వాయిదా వేసియున్నది. కావున ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల పై తెలిపిన కోర్టు నందు తేది. 03-08-2023 ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి మీపరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
ఎమ్. శ్రీనివాసులు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
ఎస్.కె. నాగూరు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
పిటీషనర్లు/అపిలెంట్లు న్యాయవాదులు,
గూడూరు. సెల్: 6281449260

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 170/2020
I.A. No. 155/2019, A.S. No. / 2019

చిట్టేటి రామక్రిష్ణయ్య & వగైరాలు ....పిటీషనర్లు/అపిలెంట్లు
ఎదిరి
పచ్చ శివరామనాయుడు & వగైరాలు ......రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

నోటీసు

టు, 1వ రెస్పాండెంటు, శ్రీ పచ్చ శివరామ నాయుడు, తండ్రి సుబ్బరామనాయుడు, మద్దాలి గ్రామం, కోట మండలం, తిరుపతి జిల్లా.
7వ రెస్పాండెంటు, ఎమ్. శ్రీదేవి భర్త, ఎమ్. వెంకటేశ్వర్లు, తండ్రి లేట్ చిట్టేటి వెనయ్య, కె.వి.పురం గ్రామం, నగిరి మండలం, చిత్తూరు జిల్లా.
ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసునందు గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టువారు మీకు నోటీసును తేది. 03-08-2023న వాయిదా వేసియున్నది. కావున ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల పై తెలిపిన కోర్టు నందు తేది. 03-08-2023 ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి మీపరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
ఎమ్. శ్రీనివాసులు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
ఎస్.కె. నాగూరు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
పిటీషనర్లు/అపిలెంట్లు న్యాయవాదులు,
గూడూరు. సెల్: 6281449260

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 171/2020
I.A. No. 155/2019, A.S. No. / 2019

చిట్టేటి రామక్రిష్ణయ్య & వగైరాలు ....పిటీషనర్లు/అపిలెంట్లు
ఎదిరి
పచ్చ శివరామనాయుడు & వగైరాలు ......రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

నోటీసు

టు, 1వ రెస్పాండెంటు, శ్రీ పచ్చ శివరామ నాయుడు, తండ్రి సుబ్బరామనాయుడు, మద్దాలి గ్రామం, కోట మండలం, తిరుపతి జిల్లా.
7వ రెస్పాండెంటు, ఎమ్. శ్రీదేవి భర్త, ఎమ్. వెంకటేశ్వర్లు, తండ్రి లేట్ చిట్టేటి వెనయ్య, కె.వి.పురం గ్రామం, నగిరి మండలం, చిత్తూరు జిల్లా.
ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసునందు గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టువారు మీకు నోటీసును తేది. 03-08-2023న వాయిదా వేసియున్నది. కావున ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల పై తెలిపిన కోర్టు నందు తేది. 03-08-2023 ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి మీపరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
ఎమ్. శ్రీనివాసులు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
ఎస్.కె. నాగూరు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
పిటీషనర్లు/అపిలెంట్లు న్యాయవాదులు,
గూడూరు. సెల్: 6281449260